గూడూరులో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

పేదల కడుపు నింపేందుకే సన్నబియ్యం

ఎమ్మెల్యే మురళీనాయక్

కేసముద్రం/గూడూరు/నెల్లికుదురు/ఇనుగుర్తి/ బయ్యారం/గార్ల, ఏప్రిల్ 1 : పేదల కడుపునింపేందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. మంగళవారం ఆయన గూడూరు మండలకేంద్రంలోని గూడూ రు రేషన్‌షాపులో, ఇనుగుర్తి మండల కేంద్రంలోని 3107022 రేషన్‌షాపులో, కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లిలో, నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలోని రేషన్ షాపులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సన్నబియ్యం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అమలు చేస్తున్నదని, పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 146 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. అలాగే బయ్యారం మండల కేంద్రంలోని రేషన్ షాపులో, గార్ల మండల కేంద్రంలోని రేషన్ షాపులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు.



బయ్యారం: సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

సన్నబియ్యం పంపిణీని పరిశీలించిన కలెక్టర్

కురవి, ఏప్రిల్ 1 : మండల కేంద్రంలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని మంగళవారం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. సక్రమంగా రేషన్ బియ్యం అందించాలని, అవకతవకలకు తావు ఇవ్వొద్దన్నారు. ఆయన వెంట తహసీల్దార్ సునీల్ రెడ్డి ఉన్నారు.

కురవి: రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకం

★హన్మకొండ సమీపంలోని యాదవనగర్ పెట్రోల్ పంప్ రెడ్డిపురం ప్రాంతంలో సాయికృపా కాలనీలో రెండు కొత్త తూర్పు ముఖంగా187 గజాల ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకానికి ఉన్నాయి. Cont: VRN Developers & Builders-9700101918.
NTW-332491

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

WANTED

jobs Apply Now!

★మా వద్ద పనిచేయుటకు స్త్రీ, పురుషులు (6) గురు కావలెను. వయస్సు: 30 సం॥ల లోపువారు. ఉచిత వసతి, జీతం : 10,000/- నుండి 15,000/- వరకు. సెల్: 9849316058, వరంగల్.
NTW-336919

TOURS & TRAVELS

★16/04/25 అయోధ్య, కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర & 09/05/25 సరస్వతీ పుష్కరాలు, చార్‌ధామ్ యాత్ర. రై+బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్. Ph: 9397617094.
NT-1899

మహిళ లకు శుభవార్త

★శ్రీ శైలి బ్యూటీ పార్లర్‌లో ఫ్రీ బ్యూటీషియన్ కోర్సు గవర్నమెంట్ సర్టిఫికెట్‌తో నేర్పించబడును. టైలరింగ్, మగ్గం వర్క్, మెహిందీ 5 వేలకే With సర్టిఫికెట్‌తో నేర్పబడును. సెల్: 9989060668
NTW-336920

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన బాక్ అండ్ వెట్ పకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మహబూబాబాద్ పట్టణంలోని అంబేద్కర్‌సెంటర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

కేసముద్రం: పోలీస్‌స్టేషన్‌లో వామపక్షనాయకులు

డోర్నకల్ పోలీసు స్టేషన్‌లో ఎస్ఎఫ్ఐ నాయకులు

అడుగడుగునా నిర్బంధం

- హెచ్‌సీయూ భూముల పరిరక్షణకు పోరాడుతున్న వారిపై ఉక్కుపాదం
- హైదరాబాద్‌కు వెళ్లకుండా ముందస్తు అరెస్టులు
- అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్న నాయకులు

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరి రక్షణ కోసం విద్యార్థి, ప్రజా సంఘాలు పోరుబాట పట్టాయి. భూముల అమ్మకానికి వ్యతిరేకంగా ఉద్యమించేందుకు జిల్లా నుంచి హైదరాబాద్‌కు వెళ్తు న్న పలు, పార్టీలు, ప్రజాసంఘాల నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం ఉద్యమిస్తున్న విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తున్నదని, వారికి అండగా ఉంటామని పలు సంఘాల నాయకులు అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, సర్కారు తీరును ప్రజాస్వామికవాదులు ఖండించాలన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డివి నియంత పోకడలు

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 1 : సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులపై నియంతలా వ్యవహరిస్తూ జైల్లో పెడుతున్నారని డీఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకుడు కేలోతు సాయికుమార్, గుగులోత్ సూర్యప్రకాశ్ అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని అంబేద్కర్‌సెంటర్‌లో సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అరెస్ట్‌ను నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. విద్యార్థులను ఉక్కుపాదంతో అణచివేయాలని చూస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వా న్ని ప్రజాస్వామిక వాదులు వ్యతిరేకించాలన్నారు. విద్యార్థులు భవిష్యత్ తరాల కోసం పోరాటం చేస్తుంటే ప్రభు త్వం నియంతలా అరెస్ట్ చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో సురభి, సాయి, చరణ్, కిరణ్, ప్రవీణ్, వినయ్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకుల అరెస్టు

డోర్నకల్, ఏప్రిల్ 1: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను డోర్నకల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని మండల నాయకుడు ఉదయ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కే మౌలనా, సందీప్ పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల, ఏప్రిల్ 1: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని, దానిని ఆపేందుకు ఉద్యమిస్తున్న విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గార్ల పోలీసులు సీపీఎం నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, వీరస్వామి, నాగరాజు, మౌలానా పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు : అక్రమ అరెస్టులతో పోరాటాలను అడ్డుకోలేరని సీపీఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అక్రమంగా ప్రభుత్వం అమ్ముకోవాలనే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ జరుగుతున్న పోరాటానికి వెళ్తున్న సీపీఎం నాయకులు ఇస్సపల్లి సైదులు, పెరుమాండ్ల బాబుగౌడ్‌ను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అక్రమంగా వేలం వేసి అమ్ముకోవాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటానికి వెళ్లకుండా సీపీఎం నాయకులను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో ఎన గాండ్ల సోమిరెడ్డి, మందుల యాకూబ్ ఉన్నారు.

సీపీఎం నాయకుల ముందస్తు అరెస్ట్

మహబూబాబాద్ రూరల్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ గేటు ఎదుట నిర్వహించే ధర్నాకు వెళ్తున్న సీపీఎం నాయకులను మంగళవారం టౌన్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఆకుల రాజు, రాజమౌళి మాట్లాడుతూ.. సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షణ, భావితరాల కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటాలను ప్రభుత్వం అణచివేయడం సరైంది కాదన్నారు. కేసులు, బెదిరింపులకు ప్రజలు భయపడరని, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఎంతటి పోరాటమైనా వెనకాడమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను ఆపి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హేమానాయక్, సీతారాం, రాజు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు : అరెస్టులతో ప్రజాఉద్యమాలను ఆపలేరని ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేసేందుకు సిద్ధపడుతున్నదని, విద్యార్థులకు అండ గా ఉంటున్న వామపక్ష నాయకులను అరెస్టు చేయడం సరి కాదన్నారు. ప్రభుత్వం భూములను అమ్మే విధానం మానుకొని ప్రజాపాలనపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.

బయ్యారంలో..

బయ్యారం : హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ పోరుబాట పట్టిన సీపీఎంనాయకులను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. జిల్లా నాయకులు మండా రాజన్న , అంగిరేకుల నాగేశ్వరావు, వల్లాల వెంకన్నను అరెస్ట్ చేసి అనంతరం వదిలిపెట్టారు.

ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఇదేనా..?

కేసముద్రం, ఏప్రిల్ 1 : ప్రగతి భవన్ కంచె తొలగించాం.. గోడలు పగలగొట్టాం.. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకుల మాటలు నీటి మూటలయ్యాయని సీపీఎం జిల్లా నాయకుడు మారుతి నేని పాపారావు ఆరోపించారు. హెచ్‌సీయూ భూములపై పోరాటం చేస్తున్న విద్యార్థులకు మద్దతు తెలిపిన వామపక్ష నాయకులను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతియుత పద్ధతిలో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీచార్జి చేసి అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. శాంతియుత పద్ధతిలో నిరసనలు చేయకుండా వామపక్ష నాయకులను ముందస్తు అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. స్వలాభం కోసమే ప్రభుత్వం హెచ్‌సీయూ భూములను అక్రమంగా తీసుకుంటుందని ఆయన ఆరోపించారు. హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటాలకు అందరూ మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అరెస్టు అయిన వారిలో మారుతినేని పాపారావు, కంచ వెంకన్న, బట్టు నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

గార్ల: సీపీఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు

నెల్లికుదురులో సీపీఎం నాయకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

భూగర్భ శాస్త్రవేత్తగా బిచ్చునాయక్‌కు పదోన్నతి

కురవి, ఏప్రిల్ 1 : కురవి మండలం కొత్తూరు(జీ) శివారు బంచరాయితండా గ్రామానికి చెందిన బానోత్ బిచ్చునాయక్‌కు ప్రధాన భూగర్భ భౌతిక శాస్త్రవేత్తగా పదోన్నతి లభించింది. బిచ్చునాయక్ ప్రస్తుతం రాజమండ్రిలో(ఓఎన్జీసీ సూపరిండెంటెంట్ జియోఫిజిస్టు) భూ భౌతిక శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. భూగర్భ పరిశోధనల్లో ప్రతిభను గుర్తించిన ఉన్నతాధికారులు ప్రధాన భూగర్భ భౌతిక శాస్త్రవేత్తగా పదోన్నతి అందజేశారు. బంచరాయితండా గ్రామానికి చెందిన బిచ్చునాయక్ 2010 నుంచి ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్(ఓఎన్జీసీ)లో భూగర్భ భౌతిక శాస్త్రవేత్తగా పని చేస్తూ దేశ చమురు రంగానికి మార్గదర్శకంగా అనేక పరిశోధనలు చేశారు. ఆయన చేసిన పరిశోధన వల్ల భూగర్భంలో దాగి ఉన్న సహజ వనరులను మరింత సమర్థవంతంగా కనుగొనే అవకాశాలు పెరిగాయి. చమురు పరిశ్రమకు విశేష సేవలందిస్తున్న బిచ్చునాయక్‌కు చీఫ్ జియోఫిజిస్టుగా పదోన్నతి లభించడం అభినందనీయమని తండావాసులు సంబురపడుతున్నారు. భూగర్భ శాస్త్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు తన పరిశోధనలు పనికిరావాలని సంకల్పంతోనే పనిచేస్తున్నట్లు బిచ్చునాయక్ తెలిపారు. మంగళవారం బాధ్యతలను స్వీకరించినట్లు తెలిపారు.

కురవి: ఢిల్లీలో నగదు పురస్కారాన్ని అందుకుంటున్న విద్యార్థిని

ప్రతిభావంతులకు నగదు పురస్కారం

కురవి, ఏప్రిల్ 1 :మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించారు. వారి ప్రతిభను గుర్తించిన మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ సెక్రటరీ మంగళవారం ఢిల్లీలో నగదు పురస్కారం అందజేసింది. దేశంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు/ కళాశాలల్లో 12 మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించగా, వారిలో కురవికి చెందిన ఇద్దరు బాలికలు హర్షిత, పూజిత ఉన్నట్లు ప్రిన్సిపాల్ లాలు తెలిపారు. హర్షిత(ఎంపీటీసీలో 987 మార్కులు), పూజిత(సీఈసీలో 928 మార్కులు) సాధించినట్లు తెలిపారు. ఒక్కో విద్యార్థినికి నగదు రూ.50వేల చొప్పున అందజేసినట్లు తెలిపారు. నేషల్ ఎడ్యుకేషన్ ట్రైబల్ స్టూడెంట్స్ సొసైటీ(నెస్టా)లో మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అఫైర్స్ కార్యదర్శి చేతులమీదుగా నగదు పురస్కారాన్ని అందుకున్నారు.

ఆర్‌సీడీఎస్ సోషల్ మీడియా నేషనల్ కన్వీనర్‌గా రణధీర్‌రెడ్డి

గూడూరు, ఏప్రిల్ 1 : రెడ్డి కమ్యూనిటీ డెవలప్ సొసైటీ (ఆర్‌సీడీఎస్) సోషల్ మీడియా నేషనల్ కన్వీనర్‌గా మండలంలోని సీతానగరం గ్రామానికి చెందిన డాక్టర్ రాగిడి రణ ధీర్‌రెడ్డిని నియమించినట్లు నేషనల్ కన్వీనర్ వల్లపు వెంగ్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ సురేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తనకు నేషనల్ కన్వీనర్‌గా పదవి ఇచ్చిన నేషనల్, ఏపీ, తెలంగాణ బాధ్యులకు రణధీర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబాబాద్ రైల్వే స్టేషన్ నుంచి రైలులో ఢిల్లీ బయలుదేరిన బీసీ నాయకులు

ఢిల్లీకి బీసీ నాయకులు

మరిపెడ, ఏప్రిల్ 1: ఢిల్లీలో జరిగే బీసీ పోరుగర్జన సభకు మంగళవారం జిల్లాకు చెందిన నాయకులు రైలులో బయలుదేరారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగాని వేణు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లులను అసెంబ్లీలో మార్చి 17న ఆమోదించారని తెలిపారు. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే విద్య, ఉద్యోగ రంగాలతోపాటు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర పోరుగర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీకి వెళ్లిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు తన్నీరు రాంప్రభు, కొత్తకొండ భరత్, గుమ్మడిల్లి లింగమూర్తి, వంగరి బ్రహ్మం, కాసాని శ్యాంయాదవ్, ముద్దంగుల యాదగిరి, సంకరి కిరణ్, రమేశ్, ప్రకాశ్ ఉన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న సర్కారు

బయ్యారం, ఏప్రిల్ 1 : కార్మికుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తున్నదని టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. 5న నారాయణపేటలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 60వేల మంది కార్మికులు మల్టీపర్పస్ విధానంలో పని చేస్తున్నారని, వారికి జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు అందించాలన్నారు. ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ, రూ.10 లక్షల ఇన్సూరెన్స్, మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.5లక్షల ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాకయ్య, జీపీ కార్మికులు కంబాల ఐలయ్య, వెంకట్‌రెడ్డి, పిచ్చమ్మ ఎల్లమ్మ, వెంకటమ్మ, పార్వతి పాల్గొన్నారు.

రైల్వే గేట్ మూసివేత

గార్ల, ఏప్రిల్ 1 : గార్ల – డోర్నకల్ రైల్వే గేట్ ఎల్‌సీ– 90ని బుధవారం నుంచి మూసివేస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల రెండు నుంచి 11 వరకు రైల్వే ట్రాక్ పనుల నిమిత్తం మూసి వేస్తున్నామన్నారు. వాహనదారులు బుద్దారం గేట్ నుంచి వెళ్లాలని సూచించారు.

డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే బాబు మృతి!

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 1 : డాక్టర్ల నిర్లక్ష్యం వల్లే కడుపులో ఉన్న బాబు మృతి చెందాడని మంగళవారం ఏరియా వైద్యశాల ప్రధాన రహదారిపై బాధితులు, సేవాలాల్ సేన నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర కోకన్వీనర్ వెంకన్న మాట్లాడుతూ.. మండలంలోని శనిగపురం శివారు బట్టుతండాకు చెందిన కుమార్ భార్య జయశ్రీకి పురుటి నొప్పులు రావడంతో ఏరియా వైద్యశాలకు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో దవాఖానలో డ్యూటీ డాక్టర్ లేడని నర్సులు, సంబంధిత అధికారులు చెప్పలేదన్నారు. 4 గంటల పాటుగా డాక్టర్లు నిర్లక్ష్యంగా ఉండి, ఆ తర్వాత సిజేరియన్ చేసినట్లు తెలిపారు. అప్పటికే కడుపులో ఉన్న బాబు మృతి చెందాడని, నిర్లక్ష్యం చేసిన డాక్టర్లు, నర్సులను సస్పెండ్ చేయాలన్నారు. టౌన్ సీఐ దేవేందర్ సూపరిండెంటెంట్‌తో మాట్లాడి న్యాయం చేస్తామని చెప్పడంతో నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో నందూలాల్, బోడ రమేశ్‌నాయక్, మోతీలాల్, సురేష్, రాజు పాల్గొన్నారు.

గెజిటెడ్ హెచ్ఎంలకు శిక్షణ

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 1 : జిల్లాలో నూతనంగా పదోన్నతి పొందిన గెజిటెడ్ హెచ్ఎంలు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లకు ఈ నెల 3, 4న రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని జిల్లా విద్యాశాఖ అదికారి రవీందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోన్నతి పొందిన ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా ఈ శిక్షణకు హాజరు కావాలన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్, అనంతారం మోడల్ స్కూల్‌లో శిక్షణ నిర్వహిస్తామని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కార్మికుల సంక్షేమాన్ని ప్రైవేట్‌కు ఇవ్వొద్దు

మహబూబాబాద్ రూరల్ : భవన నిర్మాణ కార్మిక సంక్షేమాన్ని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే చర్యలను తిప్పికొట్టాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ అన్నారు. మంగళవారం పట్టణంలోని బట్టు అంజయ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల సంక్షేమాన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పి చేతులు దులుపుకోవాలనే ప్రభుత్వ ఆలోచన దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, లింగన్న, నాగేశ్వరరావు, కోటేశ్ పాల్గొన్నారు.

సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 1 : కేంద్ర ప్రభుత్వం వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ విధానం తీసుకురావాలని టీఎస్‌సీపీఎస్ ఈయూ రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన చేపట్టారు. ప్రభుత్వం కొత్తగా సీపీఎస్ విధానాన్ని తీసుకొచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులపై బలవంతంగా రుద్దుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. వెంటనే రాష్ట్రంలోని సీపీఎస్ ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్, ముబీన్, శ్రీకాంత్, వీరన్న, రవీందర్ పాల్గొన్నారు.

తాగునీటి బావిలో పురుగుల మందు?

కేసముద్రం : మండల కేంద్రంలోని గిర్నితండాకు సరఫరా చేసే తాగునీటి బావిలో పురుగు మందు కలిపారనే ప్రచారం మంగళవారం జరిగింది. ఓ యువకుడు పురుగు మందు డబ్బాతో బావి సమీపంలోకి వచ్చినట్లు స్థానికులు గమనించారు. సదరు యువకుడు పురుగు మందును బావిలో కలిపాడనే ప్రచారం మేరకు మున్సిపాలిటీ అధికారులు బావిని సందర్శించారు. యువకుడిని పట్టుకొని విచారణ చేపట్టగా, బావిలో పురుగు మందు కలుపలేదని తెలిపాడు. మోటర్లతో నీటిని ఖాళీ చేయించి, వాటర్ ట్యాంక్‌ను శుభ్రం చేయించారు. స్థానికుల సమాచారంతో ఆ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఘనంగా మంగపతిరావు వర్ధంతి

గార్ల : మంగపతిరావు వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలో సీపీఎం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సత్యవతి, వీరస్వామి, గోవింద్, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య పాల్గొన్నారు.

7న చలో గిరిజన భవన్

కురవి : ఈనెల 7న నిర్వహించనున్న చలో గిరిజన సంక్షేమ భవన్ ముట్టడిని జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాలోత్ కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం పేరుతో రుణాలు మంజూరు చేస్తామని చెబుతున్నారని, పాత ట్రైకార్ రుణాలు ఎత్తేస్తే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. గిరిజన కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ 30వేల మందిని గుర్తించిందని, వారందరి రుణాల క్లియరెన్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోత్ దేవానాయక్, సీతారాంనాయక్, రామూనాయక్, రాజూనాయక్ పాల్గొన్నారు.

దొంగతనం కేసులో మూడేండ్ల జైలు

నెల్లికుదురు, ఏప్రిల్ 1 : దొంగతనం కేసులో ఒకరికి తొర్రూరు మెజిస్ట్రేట్ సరిత మూడేండ్లు జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధించినట్లు ఎస్సై చిర్ర రమేశ్‌బాబు తెలిపారు. తొర్రూరు మండలం సోమారపు కుంట తండాకు చెందిన బానోత్ నవీన్ ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామానికి చెందిన కాలేరు సురేందర్ ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డాడు. 2024 సంవత్సరంలో నెల్లికుదురు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. కేసు విచారణ జరిపిన తొర్రూరు మెజిస్ట్రేట్ నిందితుడికి మూడేండ్లు జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధించిందని తెలిపారు.

8 ఇసుక ట్రాక్టర్లు సీజ్

నెల్లికుదురు : ఆకేరువాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్లను సీజ్